
# తేలుకుట్టింది

## పర్ణశాల శ్రీనివాసాచార్యులు




ఈ రోజు నామనసెందుకో ఎంతో ఉత్సాహంతో పరవళ్ళు త్రొక్కుతూ వుంది.

'ఆ ఉత్సాహం యొక్క స్థాయి ఇంత' అని వివరించ లేకపోతున్నాను. కారణం : మానసిక ఉద్వేగాలనూ, స్పందనలనూ, సంవేదనలనూ తూచ గల్గిన తూనిక రాళ్లు నా వద్ద లేవు గనుక.

అరవైలలో ఇరవైల''ంతటి దూకుడుగా కానప్పటికీ, చూచే వారికి ఆశ్చర్యం జనించే లాగున నేను బాగా ఆహ్లాదంగా వున్న మాట మాత్రం కాదనలేని నిజం.

చాలా కాలానికి సెలవుగా మా ఆవిడ బాగా ప్రసన్నతతో వుండడంగానీ మా పెద్దబ్బాయీ, వాడిద్దరు చెల్లెళ్లూ జీవితాలలో స్థిరపడ్డారనిగానీ - లేదా పెద్దగా చదువూ సంధ్యా, స్థిరమైన సంపాదన లేని మా అబ్బాయి అతి జరూరుగా ఓ యింటి వాడవడంగానీ నేటి నా ఆనందానికి కారణాలుగావు.

అంతేగాక

"అమ్మాయికేం లోటు? లక్ష్మీదేవిలాగా వుంది. మీ రివ్వబోయే కట్నమే జ్యేష్ఠాదేవిలాగా వుంది" అని అంటూ మా ఆఖరమ్మాయి సంబంధం తాలూకు నాకు కాబోయే వియ్యంకులవారు చేస్తూండే ఎక సెక్కాలుగానీ ప్రస్తుతపు నా ఆనందానికి ఏకైక హేతువుగాదు.

ఇంతకూ నా ఈ చిన్నపాటి ఆనందానికి హేతు భూతమైన ప్రధాన కారణం.

మా సంతానాని కంతటికీ ఏక కాలంలో డబ్బు అవసరం పెరిగిపోవడం - అందరి దృష్టీ ప్రకాశం జిల్లాలోగల మా స్వగ్రామంలోని మా సమిష్టి కుటుంబపు ఆస్తిపాస్తులపై బలంగా కేంద్రీకరింపబడడం .- వాటి విక్రయ వ్యవహారాల సాకుతోనైనా సరే, చాలా దశాబ్దాల తర్వాత మా ముగ్గురు సోదరులతో కల్సి నేను మా వూరికి ప్రయాణమై రావడమే నా సంతోషానికి బలమైన కారణం.

ఎవరైనా అడగవచ్చు.

"గోచి పాతంత స్వార్జితమంటూ లేకపోయినా, ఉన్న ఆ కొద్దిపాటి తరతరాల ఆస్థిని అమ్ముకోవడంలో అంతగా ఆనందించాల్సిన విషయం ఏముంది?" అని.

"అలా చెయ్యడం ఎవరికైనా వేడుకా మరి? కానీ పరిస్థితులిలా తగలడితే ఇంతకన్నా ఏం చెయ్యగలం? కరెంట్ లేనప్పటికీ ఓ బల్బు వెలిగితే

వెలిగవచ్చునేమో గానీ, డబ్బులేని వ్యక్తిలో జీవకళ ఉండడం సాధ్యమా?

నాలాటి సాధారణ కుటుంబీకునికీ, అదీ హైద్రాబాద్‌లాటి మహా నగరంలో!" అని నాకు నేను నచ్చ చెప్పుకున్న ఫలితమే నేటి ప్రయాణం.

విజయవాడలో ఓ రెసిడెన్షియల్ నడుపుకుంటూ ఇప్పుడిప్పుడే ఆర్థికంగా నిలదొక్కుకుంటున్న మా ఆఖరి తమ్ముడు ఈ ప్రతిపాదన చేయగానే. వాస్తవానికి తమకు అవసరం వున్నా లేకున్నా మా మిగతా తమ్ముళ్ళూ, నా కుటుంబ సభ్యులూ, కష్టాలలో కూరుకుపోయిన వాళ్లలాగా రాత్రికి రాత్రే మారి పోయారు.

తిరుగులేని వారి ఏకగ్రీవ నిర్ణయాన్ని గమనించిన నాకు వారి వాదనలో సత్యమున్నట్లే అగుపించసాగింది.

సాయంత్రం రైట్ టైముకే వచ్చిన కృష్ణా ఎక్స్‌ప్రెస్ నుండి నల్గురన్నదమ్ముల్లం చెయ్యి చెయ్యీ అందిచ్చుకుంటూ పాట్‌ఫారమ్‌పై అడుగు పెట్టాం.

అక్కడ నుండి పడమరగా ఓ ఇరవై మైళ్లల్లో మా స్వగ్రామం వుంది.

చాలాసేపు తర్జన భర్జనల పిమ్మట ఉన్న ఫళాన మా స్వంత ఊరికి ఏకాఎకిన గాకుండా అంచెలంచెలుగా వెళ్తే బాగుంటుందని భావించాము.

ఆ ప్రణాళికలో భాగంగా ప్రస్తుతానికి పాత శింగరాయకొండకు వెళ్లి అక్కడ నైట్ హాల్ట్ జేసి మరునాడు మా ఊరికి బయల్దేరాలని నిర్ణయించుకున్నాం.

సుదీర్ఘమైన చర్చా, తీవ్రవాగ్వివాదం, పెనుగులాటల పర్యవసానంగా వెలువడిన ఆ తాత్కాలిక నిర్ణయం వెనుక వారి వారి స్వార్థ పూరిత సామరస్యం, మా రక్తంలో చిరకాలం నుండి ఇంకిపోయిన ప్రజాస్వామ్య సంప్రదాయం ప్రధాన పాత్ర పోషించాయి.

అక్కడగల మా అత్యంత సన్నిహిత బంధువులను చాలా కాలం పిమ్మట చూచినట్లవుతుందనీ. నరశింహ స్వామివారి గరుడ వాహనోత్సవాన్ని దర్శించే భాగ్యం అయాచితంగా లభిస్తుందనీ అలా నిర్ణయించుకున్నాం.

మా ఆఖరు తమ్ముడు రైల్వే స్టేషన్ సెంటర్లో తనకేదో అర్జంటుపని ఉందనే సాకుతో అక్కడే ఆగిపోగా, మిగతా ముప్వురం పాతశింగరాయ కొండకు నడక సాగించాం.


అప్పుడప్పుడు రుసరుసలతో, అదీగాక పోతే శవాన్ని మోసే వారి మాదిరిగా మౌనంగానో ఉంటూ ఆ ఊరికి జేరుకున్నాం.

"ప్రస్తుత మిక్కడ గతకాలపు కళాకాంతులూ లేవు. కుటుంబాలకు కుటుంబాలే తలోదారి అయిపోయాయి. ఉన్న రెండు కుటుంబాలకు ఉప్పు అంటే నిప్పు అన్నచందంగా సంబంధాలు ఉన్నాయి. ఇరు కుటుంబాల వారు మనకు అతి సన్నిహితులే! అలాటప్పుడు ఎవరో ఒకరి అసంతృప్తికి మనమెందుకు గురి కావాలి?" అని అంటూ నాపై ఏకపక్ష దాడి చేశారు మా వాళ్లు.

"మరీ అంతగా ఆందోళన పడ్తారెందుకురా? ఆవిడ స్వయాన మనకందరికీ వదినగారే గదా! ఇన్ని సంవత్సరాలకు సెలవుగా ఇటు వచ్చిన మనం ఆమెను చూడకుండా వెళ్తే ఏం బాగుంటుంది?" అని నా వివరణకు మరింత చిరాకు పడ్తూ వాళ్లు.

"నిజమేనన్నయ్యా! ఆవిడా, ఆవిడ ఏకైక తమ్ముడూ, నల్గురు చెల్లెళ్లు అందరూ మన అత్తగారి సంతానమే! తన పెళ్లి అయిన ఆరు నెలలకే విధి ఆమె నుదుటి కుంకుమను చెరిపేసింది. ఏకాకిగా వుంటూ వుంది. ఎంతో మంచావిడ అయినప్పటికీ ఆమె చాదస్తానికీ, గయ్యాళి తనానికి జడిసి ఆమె చెల్లెళ్లు సైతం ఈ వైపుకు రారు. పైగా నిర్భయస్థురాలు. తన దృష్టికిది తప్పు అన్పిస్తే ఎలాంటి వారినైనాసరే ఉతికి ఆరేస్తుంది. అదీగాక, ఢిల్లీ నుండి గల్లీ దాకా గల అన్ని వ్యవహారాలు ఆమెకు కావాలి.

అలాటప్పుడు వేళగాని వేళలో మనం వెళ్లి ఆమెను ఇబ్బంది పెట్టడమూ, మనం చిక్కుల్లో బడడం ఏం బాగుంటుంది?" అని అంటూ నిర్దయగా మాటల్తో నన్ను ఉక్కిబిక్కిరి చేశారు మా వాళ్లు. సకల శస్త్రాస్త్ర సమన్వితులై, కదన కుతూహలంతో చెలరేగిపోతుండే మహావీరులతో శాపగ్రస్తుడైన ఓ అర్ధ రథుడు సలుపుతుండే యుద్ధం లాగా తయారయింది నా పరిస్థితి.



## నో ప్రాబ్లమ్

-సాయిరాం

ఎట్టకేలకు మాటల్లోనే ఆ ఊరు వచ్చింది.

మా మామయ్యగారు ఎలా వుండేవారో నాకు లీలగా సైతం గుర్తుకు రావడం లేదు. ఆయన ఓ ప్రముఖ ఆయుర్వేద వైద్యుడూ, పండితుడూ, జ్యోతిష శాస్త్రవేత్తగా మన్ననలందుతూ వుండేవారు.

నేడు వారింట్లో బూజు పట్టిన ఓ నిలువెత్తు ఫోటో ఆయన మూర్తిత్వాన్ని వేయి గొంతుకలతో ఎలగెత్తి చాటుతూ వుంది.


వారి ద్వితీయ కళత్రమే మా అత్తగారు. (స్వయానా మా నాన్నగారి సోదరి). ఆయన మొదటి భార్యద్వారా ఎలాటి సంతానం జనించలేదు.

"ఏం నాయన లారా? బ్రతికున్నానో..... లేదోనుకున్నారా?.... పాపం ఇంత కాలానికి వచ్చారు." అని రాగాలు తీస్తూ మమ్మల్ని పలుకరించిందావిడ. ఆమె నైజానికి తోడు నాలుగు రోజుల నుండి జ్వరం ఒకటి. ఇంకా ఇలా అనసాగింది. ఓ వైపు మాట్లాడుతూనే కాఫీలు సిద్ధం చేయసాగిందామె. నోటికీ చేతికి నిర్విరామంగా పని కల్పించడంలో ఆమె తర్వాతే ఎవరైనా.

"అదే మీ నాన్నగారున్నప్పుడిలా వుండేవారా?.... ఆ రోజులకూ ఇప్పటికీ పోలికెక్కడైనా వుందా?"

ఆ తర్వాత కొంచెం సేపటికి కాఫీలు సిద్ధం అయ్యాయి. కాఫీ గ్లాసు నా చేతి కందిస్తూ.

"అది సరేగానీ పెద్దబ్బాయ్! మీ నాన్నగారు కాలం జేసిన తర్వాత మీ అమ్మగారిని కుదురుగా ఓ చోట వుండనివ్వటం లేదటగదా! రామ! రామ! చివరకు తల్లే బరువైందా మీకు? వంతుల ప్రకారం



## సమాజాన్ని మించిన ఇన్‌స్టిట్యూట్ లేదు!

పెద్ద తెరమీదకి తప్ప బుల్లితెర మీద కనిపించడానికి గతంలో విద్యాధికులు ఒప్పుకునేవారు కాదు. కారణం మైలేజ్ తక్కువుంటుంది. ఆర్టిస్ట్‌గా ఇమేజ్, గ్లామరు, స్క్రీన్‌తో పోల్చుకుంటే తక్కువే అని వారి అభిప్రాయం అయితే రమాకృష్ణ లాంటి విద్యాధికులు ఇప్పుడు బుల్లితెర ఏలుతున్నారని చెప్పాలి. ప్రస్తుతం రమాకృష్ణ పదహారు సీరియల్స్‌లో ప్రధాన ప్రాతలు నటిస్తున్నాడు.

"ఏయే సీరియల్స్‌లో నటిస్తున్నారు?" అన్న ప్రశ్నకి సమాధానంగా "ప్రస్తుతం రనింగ్ సీరియల్స్ అన్నిటిలోనూ వున్నాను" అంటూ సౌమ్యంగా సమాధానం చెప్పారు రమాకృష్ణ.

మందాకిని, జీవనసౌరభం, విధి, శాంతినివాసం, వసంత కోకిల, కానుక, ఒకటా రెండా అన్ని సీరియల్స్‌లోనూ నటిస్తున్న రమాకృష్ణ ఏమాత్రం వీలు దొరికినా పాత సినిమాల్లోని ప్రముఖ నటుల 'నటన'లోని మెలకువలన్నీ గమనిస్తూ నేర్చుకుంటానంటాడు. జీవితంలో మనకు తారసపడిన మనుషుల మనస్తత్వాల్ని మించిన కేరికచర్స్ ఎక్కడ దొరుకుతాయి అంటూ ఎదురు ప్రశ్న వేసాడు రమాకృష్ణ.

- సాయిరాం

సాకుతున్నారటగదరా ఆమెను....!" అంటూ ఆయాసపడసాగింది.

"అయినా, నా వెర్రిగానీ...."

అమ్మనూ, అమ్మలాటి స్వంత ఊరునూ, ఇల్లూ వాకిళ్లనూ, పొలం పుట్రనూ గాలికి వదిలి వేసిన మీరు నా లాటి వాళ్లనేం ఆదరిస్తారు.....?" అందరూ పెళ్లాల చాటు మనుషులయితిరాయె! మీ చేతిలో మాత్రం ఏముంది......?"

ఆ జడివాన కాస్త తగ్గినట్లు నమ్మకం కలగగానే రిహార్సిల్స్ వేసుకున్న డైలాగుల్లా మేం వచ్చిన పనిని నేను గడగడా అప్ప జెప్తూండగా, మా వాళ్లు తలకాయ లూగించారు.

ఆ తర్వాత పందిట్లో మంచంపై నడుం వాల్చాను కాస్సేపు నేను. మా తమ్ముళ్లు ప్రక్కనే గల మాకు అతి సన్నిహిత బంధువులింటికి వెళ్లినట్లున్నారు.

మా వదినగారింటికి ప్రక్కనేగల ఆ కుటుంబానికి ఘనమైన గత చరిత్ర వుంది, దేవుని సేవలో చిరకాలం పాటు పూర్తిగా అంకితమైన కుటుంబం అది.

మేం చదువుకునే రోజులప్పటి నుండే ఆ కుటుంబ విషయాలనేకం నాకు బాగా గుర్తు.

ఉత్సవాల సందర్భంగా ఆ యిల్లు ఓ ధర్మ సత్రం లాగా వెలుగుతూ వుండేది. వచ్చే వారితో, పోయేవారితో ఇల్లు కిటకిట లాడుతూ వుండేది. ఆదరణకే లోటు కల్గేది గాదు.

మా ఆవిడకు స్వయాన మేన మామలు ముగ్గురూ మూడు సింహాల్లాగా చెలామణీ అయ్యారు. వారు మా మేనత్తకు స్వయానా సోదరులు. ఊరి వారందరికీ మాత్రమే గాక మాకు వారు మామలై కూర్చున్నారు.

ఓదశాబ్దం క్రితం ఒకరి తర్వాత ఒకరుగా స్వల్ప వ్యవధిలో ముగ్గురూ రాలిపోగా, ఆ కుటుంబానికి గ్రహణం పట్టి నేటి వరకూ కొనసాగుతూనే వుంది. వారు లేని లోటు ఆలయ నిర్వహణపై గూడా ప్రస్ఫుటమవుతూ వుంది.

ప్రముఖ విద్వాంసులూ, గాయకులూ గానం చేసిన భక్తి గీతాలు శ్రవణా నందకరంగా వినవస్తూండగా, మంచంపై ఓ వైపుకు వత్తిగిలి మాగన్నుగా నిద్రలోకి జారుకున్నాను నేను.

రెండు సూపర్ ఫాస్ట్ రైళ్లు ఢీ కొన్నప్పుడు వెలువడే శబ్దం స్థాయిలో వినవచ్చిన మా వదినగారి పిలుపుకు ఈ లోకంలోకి జారిపడ్డాను.

భూకంపం వచ్చిందేమోననే భ్రాంతి కల్గి తత్తరపాటుతో లేచి కూర్చున్న నాకు కాఫీ గ్లాసుతో ఆమె ప్రత్యక్షంగావడం ఆనందంగా వుంది.

"పెద్దబ్బాయ్! వాళ్లేరిరా? ఇంతలోనే ఎక్కడికి మాయమయ్యారురా?"

స్వల్ప వ్యవధిలో రెండవసారి వచ్చిన కాఫీ గ్లాసును అందుకుంటూ.....

"పెద్ద మామగారింటికి వెళ్లినట్లున్నారమ్మా!" అని నేనన్నాను.

"ఇంకా ఎక్కడి పెద్ద మామ బాబూ! ఏ లోకంలో వున్నావురా నీవు?" అని అంటూ ఎదురుగా గల రాతి అరుగుపై కూర్చుని కాఫీ చప్పరించసాగింది.

రెండవసారి కాఫీ చుక్క కల్గించిన ఉత్తేజంతో కాస్త ఒళ్లు మరచిపోయి స్పందించానిలా....

"మేమేలోకంలో, ఎంత దూరంలో వుంటే నేం వదినా? మా ఆలోచనలో నిండా మీరే గదా! మామయ్యగారు కాలం జేసిన పిదప మీ అక్కాదమ్ముళ్ల శ్రమా, రెక్కల కష్టమేగదా ఈ కుటుంబాన్ని నిలబెట్టింది! ఈ విషయం తెలియందెవరికి?"

ఆ మాటలతోనైనా ఆమె ప్రసన్నంగా మారకపోగా, పొరుగున గల తన ప్రత్యర్ధిని (ముగ్గురి మామల్లో గల ఆఖరాయన భార్య) నాలో చూచుకుంటూ తెగ దులిపేయసాగింది.

"బంగారు కొండా! ఆ మాట అన్నావు బాగుంది. ఆ బుద్ధి అందరికి ఉండనఖ్ఖర్లా!" అని అంటూ తన పూర్తి ఆగ్రహాన్ని తన ప్రత్యర్ధి చుట్టూ మోహరించింది.

"నీకేమైనా బుద్ధి అనేది ఉందా? పైగా వయస్సులో పెద్ద దానివయితివి. నీకెలా చెప్పాలి?"

నిప్పులాంటి వంశం మనది. కాని వాళ్లను చేరదీయొద్దంటే విన్నావా? ఏమైంది నీ జ్ఞానం?

జల్సాల కోసం అప్పులు చెయ్యొద్దంటే విన్నావా?

ఊళ్ల పొలెంలోని బంగారంలాటి మాగాణి అమ్మొద్దని చిలకకు చెప్పినట్లు చెప్పి మొత్తుకున్నా విన్నావా? ఇప్పుడేమయింది? కాసులున్న నాల్గు రోజులూ కళ్లు నెత్తికెక్కి ఇష్టారాజ్యం చేశావు. పితృ దేవతలకు తద్దినం పెట్టే శక్తి గూడా లేకుండా జేసుకున్నావు అవునా?

చేసిందంతా చేసి, ఏదో పచ్చగా వున్నాంగదా అని మా మీద పడి ఏడవడానికి నీకు సిగ్గు అనిపించడంలా? చీమూ, రక్తం ఏ కోశానైనా వున్నాయా?" అని అంటూ ఆమె మహిళా సవ్యసాచిలా విజృంభిస్తుంటే, తెల్లబోయి దిక్కులు చూడసాగాను నేను.

"అలా బెల్లం కొట్టిన రాయిలాగా వుంటావేందిరా? మంచి చెప్తే, నీకు అంత శతృవులమైపోయామా.....?" అని పెద్ద పెద్దగా విన్పిస్తూంటే ఆమె కేకలకు దర్శనానికి వెళ్తూండే జనం చోద్యం చూడసాగారు.

ఇంతలో ప్రక్క యింటి నుండి మా సోదరులూడి పడడంతో ప్రేక్షకుల స్థానం మారింది. వక్త మాత్రం యధాతథం.

"ఏం నాయనలారా! అమ్మ వారి దర్శనం బాగా జరిగిందా? ఇంకేం మీ జన్మ తరించిపోతుంది...."

అని ఆమె అంటూండగా నేను చిన్నగా నాలుగు కాళ్ళ మంటపం దాకా జారుకుని సిగరెట్స్ కాలుస్తూ నా ఆలోచనల్లో కూరుకుపోయి పరధ్యానంగా వుండిన సమయంలో ఎప్పుడొచ్చాడో గానీ, మా ఆఖరు తమ్ముడు వచ్చీ రాగానే అన్నల సరసన జమ అయ్యాడు.

నేనుండిన స్థలం నుండి ఓర గంటితో అటు చూచిన నాకు ఒక పూర్ణ సంఖ్య, మూడు సున్నాలు అగుపించాయి.

ఆ తర్వాత నేను ఇంటికి చేరీ చేరగానే ఎవరి పనుల్లో వాళ్లు బిజీ అయ్యాం.

మేము దైవ దర్శనానికి వెళ్తూ ఆఖరి వాడిని పిలవగా వాడి వైఫల్యాలకు దేవుడిని ముద్దాయిగా మారుస్తూ లాపాయింట్లు గుంజాడు. అలా వాడు లేకనే మేం దర్శనానికి వెళ్లాల్సి వచ్చింది.

అలాగని ఇంట్లోనూ లేడు. మా వదిన తేలులాగా మాటలు వడ్డిస్తుందని వాడి భయం.

తద్విరుద్ధంగా, ప్రక్క యింటి మా అత్తగార్ని పరామర్శించి ఆ యింటి ఎదురుగా గల పిట్ట గోడపై తిష్ట వేసి వాక్‌మన్ వింటూ కింగ్ ఫిల్టర్స్ ఊదేయసాగాడు.

"నీ ఖర్మ ఇలా తగలడిందేందిరా చంటోడా? ఎంత కష్టం వచ్చింది బాబూ? దేవుడిని వదిలి దయ్యాన్నెందుకు చూచావు నాయనా?" అంటూ బాధపడుతూ ఆమె వాడికిసపర్యలు చేయసాగింది.

వాడి స్థితి సరేసరి. చాప మీద దొర్లుతూ మెలికలు తిరిగి పోసాగాడు. వాడి చిటికెన వ్రేలును ఓ తేలు పిల్ల ముద్దట్టుకున్న పర్యవసాన మీ దృశ్యం.

"మంత్రం, తంత్రం అన్నీ మోసం, దగా.... అని మొరాయిస్తున్న వాడిని తానొంటరిగా లాక్కెళ్లీ మంత్రం వేయించుకొచ్చిందావిడ. వాడి స్థితి జూచి వొణికి పోసాగింది.

ఆ రాత్రి అందరికి నిద్ర కరువే!

ఆ మర్నాడు కందుకూరులో కాస్త మకాం వేసి సాయంత్రం నాలుగింటికి మా వూరు జేరాం.

మా వూరు బస్ స్టేజి నుండి అరమైలు దూరంలో వుంటుంది.

పరామర్శగా చూచిన నాకు పెద్ద మార్పులు కన్పించసాగాయి.

స్టేజి నుంచే కన్పడే ఒకప్పుడు మా వూరికి సంతకంలాగా, అంతేగాక ఓ రాజ ముద్రికలాగా, దర్పంగా నిలచిన పెద్ద రెండు చింత చెట్లు అదృశ్యమై వున్నాయి. ప్రకాశం జిల్లా తుఫానులో పడిపోయాయన్నది సమాచారం.

అయిదారు తరాల క్రిందటి మా పూర్వీకులు త్రవ్వించిన మంచి నీటి గుంట గూడా మాయమయి వుంది.


## షార్ట్ టెంపర్

మనిషికి వుండవలసింది షార్ప్‌నెస్, వుండకూడంది షార్ట్ టెంపర్ అంటాడు చక్రవర్తి.

జె.డి. చక్రవర్తి చాలా తెలివైన ఆర్టిస్ట్. హిందీ సినిమా 'సత్య'లో నటించి సంచలనం సృష్టించాడు. అయితే పదుగురి దృష్టిలో పడగానే పంథాని మార్చుకుంటాడు. పదిమందిలో తను, తన ఆలోచనలు, తన జీవనవిధానం ఓ ప్రత్యేక తరహాలో వుండాలని కోరుకుంటాడు. అందుకే అతని మాటలకు చాలామంది బాధపడుతుంటారు. ముందు ముసిముసి నవ్వులు నవ్వినా.... వెనక మాత్రం విమర్శల వర్షం కురిపిస్తారు.

తెరమీద నటనైతే చేతయింది గాని.. నా జీవితంలో నటన చేతకాలేదు. అందుక్కారణం షార్ట్ టెంపర్. ఏదీ మనసులో దాచుకోలేకపోవడం- అంటూ తప్పు సిన్సియర్‌గా ఒప్పుకుంటాడు.

\- సాయిరాం



మమ్మల్ని పలకరించే నాథుడు లేనప్పటికీ మా ఆఖరు తమ్ముడి పరిచయస్థులకు కొదవే లేకపోయింది.

వాడు మధ్యలో నగర సంచారానికి జేరుకోవడంతో మేము ముగ్గురం మా యింటికి జేరుకున్నాం. దాన్ని ఇల్లు అనే కంటే మొండి గోడల దిబ్బ అనడమే బాగుంటుంది.

మా వాళ్లు వెలుపల పాడుపడిన అరుగుపై చతికిలబడి వుండగా నేను ఇంటి ఆవరణ కలయ తిరగసాగాను.

ఒక గది దగ్గరకు జేరిన నేను అక్కడి దృశ్యాన్ని గాంచి అవాక్కయినాను. ఆ గది మాకు (ప్రత్యేకించి మా అమ్మగారికి) అత్యంత ప్రేమ పాత్రమైన దేవతార్చనగది.

అక్కడ కొంతమంది విస్కీ బ్రాందీలు సేవిస్తూ చతుర్ముఖ పారాయణంలో వుండడం చూచిన నాకు పట్ట పగ్గాలు లేని కోపం పెల్లుబికి రాసాగింది.

వాళ్లంతా ఒకప్పటి మా కుటుంబానికి సన్నిహితులైనవారి సంతానం. ఒకతను హైద్రాబాద్‌లో బిల్డర్. మిగతావారిలో ఛోటా రాజకీయ కార్యకర్తలు, కంట్రాక్టర్సూ అందరూ యువకులే.

"ఎవరయ్యా మీరు? ఏమిటీ పని?" అని ప్రశ్నించిన నాకు వారి తిరస్కారమే సమాధానమయింది. ఘర్షణ పెరిగి నన్ను మెడబట్టి గెంటుతామనే దాకా వచ్చారు.

నా మీద చెయ్యెత్తబోయిన ఒక కుర్రవాడి జుట్టును ఒడిసి పట్టుకుని బరబరా వెలుపలికీడ్చుకొచ్చాను. నా నోటి వెంట బూతులు దూసుకు రాసాగాయి.

ఆ తర్వాత మేమెవరమో, ఎందుకొచ్చామో తెల్సుకున్న యువ కార్యకర్తలు 'సారీ'ల బేరానికి దిగారు.

ఇంతలో విషయం తెల్సి వాళ్ల పెద్దవాళ్లు రావడం, ఆస్తులమ్మ వద్దనీ, అథవా అమ్మాల్సివస్తే తమకే, తాము సూచించిన రేట్లకే అమ్మాలనే బేరం పెట్టారు. వారితో పాటు మా ఆఖరువాడు గూడా బాగా కల్సిపోయి వ్యవహరించసాగాడు.

ఆ తర్వాత చీకటి పడనుండడంతో తిరుగు ప్రయాణానికి సమకట్టాం.

ఊరి యొక్క సాగు భూమిలో సగం భూమీ, ఆరుగాండ్ల సెయ్యాం, లంకంత ఇల్లూ, తరతరాలుగా నెలకొన్న కీర్తి ప్రతిష్టల మధ్య గడచిన మా బాల్యం గుర్తుకు రాగా తేలుకుట్టిన వానిలాగా గింజుకోసాగాను.

ఊరికి మధ్యలోకి రాగానే సర్పంచ్ గారు పిలుస్తున్నట్లు కబురొచ్చింది.

'ఆ నా కొడుకులు మీ ఆస్థులు కబ్జా చేసికొని అనుభవిస్తూ బలిసిపోతున్నారు! అని అంటూ వాటిని అమ్మాల్సి వస్తే తనకే, ఎంత ఎక్కువ రేటుకైనా, అమ్మాల్సిందిగా కోరాడు.

అంతా విని అసంకల్పితంగా "నేను ఇప్పటికే రిటైర్ అయివున్నాను. త్వరలో వీళ్లూ రిటైర్ అవుతారు. మేమే వచ్చి ఇక్కడ వుంటామని" చెప్పాను నేల తల్లితో గల పేగు బంధం తెంచుకోలేక దాంతో, మాతమ్ముళ్లతో సహా అందరూ నన్ను ఓ విషకీటకంలాగా చూచి కళ్లెర్ర చేయడాన్ని నా మనో నేత్రం మౌనంగా వీక్షిస్తూ వుంది.

మనిషిలోని జడత్వాన్నీ, మత్తునూ వదిలించే టందుకే తేలులాంటి విషకీటకం సృష్టింప బడిందేమో......! ❀